NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
# నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 15-10-2024 | సంపుటి : 15 | సంచిక : 106 | పేజీలు : 12 | వెల : 5/-

## ప్రకాశం జిల్లాలో అనుమతులు నిల్.. అక్రమాలు ఫుల్!




2లో



కొంగరకలాన్ ఫాక్స్‌కాన్ కంపెనీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. ఫాక్స్ కాన్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కంపెనీ పురోగతి, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు.

## తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు సాయిబాబా

- తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసాడు
- అధ్యాపకుడు, హక్కుల నేత, ఉద్యమకారుడు



తూర్పు గోదావరి జిల్లాకు చెందిన సాయి బాబా తెలంగాణ రాష్ట్ర సాధన లొల్లికి అంకురార్పణ చేసారు. ఉద్యమానికి ఊపిరి పోశాడు. ఈ రోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అంటే ఆయన రగల్చిన అగ్గి రవ్వే కారణం. మలి దశ ఉద్యమానికి ప్రాణం పోశారు. అఖిల భారత ప్రజా ప్రతిఘటన వేదిక కన్వీనర్‌గా 56 ప్రజాసంఘాలతో వరంగల్ డిక్లరేశన్ ప్రకటించేసారు. 1998 జులై 5, 6 తేదీలలో సదస్సు జరిగింది. రెండు రోజులు జరిగిన ఈ సదస్సులో గద్దర్, వరవరరావు, జయశంకర్, కేశవరావు జాదవ్, లాంటి మేదావులు ఎందరో పాల్గొన్నారు. ఈ వేదిక స్ఫూర్తితో హైదారాబాద్ లో " తెలంగాణ జన సభ" ఏర్పడింది.

2లో

## 1950 రాష్ట్రపతి ఉత్తర్వును రద్దు చేయాలి



- డాక్టర్ కూచిపూడి బాబూరావు
- హిందూమతం వల్లే దేశంలో కుల వివక్ష : డాక్టర్ పులుగుజ్జు సురేష్
- అభివృద్ధి చెందిన దేశాలలో హిందూ మతం లేదు : జోస్ డేనియల్
- మతం మెలికను కూకటివేళ్ళతో పెకిలించాల్సిందే : పీఏయఫ్ఐ

2లో

# రేవంత్.. కేసీఆర్ జపం!



- ప్రతీ మీటింగ్‌లో పాడిందే పాట
- అధికారం చేపట్టి ఏడాదైనా ఒక్కటే రాగం
- సీఎం రేవంత్‌రెడ్డి తీరుపై ప్రజల్లో నెగెటివ్ స్పందన
- పాలనపై దృష్టి సారించాలంటున్న ప్రజానీకం



(నీలగిరివార్త - తెలంగాణ బ్యూరో చీఫ్)
రాజకీయ ప్రత్యర్థిని ఎలా డీల్ చేయాలన్నది ఒక ఎత్తు అయితే గులాబీ బాస్ కేసీఆర్ లాంటి అధినేతను డీల్ చేసే విషయంలో మరిన్ని జాగ్రత్తలు అవసరం. ఈ విషయంలో ఏ చిన్న తేడా కొట్టినా మొదటికే మోసం కలగటం ఖాయం అన్న విషయాన్ని మర్చిపోకూడదని అంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి దగ్గర దగ్గరగా ఏడాది కావొస్తోంది. పదవిని చేపట్టిన క్షణం మొదలు ఇప్పటివరకు గులాబీ బాస్ కేసీఆర్ ను మాటలతో ఉతుకుడు కార్యక్రమాన్ని పాడిందే పాటగా కంటిన్యూ చేస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్. ఇలాంటి తీరు కొత్తల్లో బాగానే ఉన్నా రాను రాను ఈ తీరుకు ప్రజలు నెగిటివ్ గా స్పందించే వీలుంది. ఎందుకుంటే గత ప్రభుత్వం ప్రభుత్వాధినేత తప్పు చేసిన కారణంగానే అధికార బదిలీ జరిగిందన్న విషయాన్ని తాజా పాలకులు గుర్తించాలి. వారి తప్పుల్ని ఎత్తి చూపటం తప్పు కాదు. కానీ అది మాత్రమే పని. వేరే పని లేదన్నసంకేతాలు ఏ మాత్రం మంచిది కాదన్న విషయాన్ని రేవంత్ గుర్తించాలి.
వేదిక ఏదైనా ప్రోగ్రాం మరేదైనా సరే గత ముఖ్యమంత్రి కేసీఆర్ తీరుపైనా ఆయన తీసుకున్న నిర్ణయాలపైనా అదే పనిగా దుమ్మెత్తి పోయటం మొదట్లో ఆసక్తిని కలిగించేలా ఉన్నా పోను పోను అదో మోనాటనీలా మారంతుందన్న విషయాన్ని రేవంత్ ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. అన్నింట్లోనూ తప్పులు చేశాడు. పొరపాటు నిర్ణయాలు తీసుకున్నారంటూ మాటలతో మంట పుట్టే మాటలు బాగానే ఉన్నా మరీ ఏడాది (దగ్గర దగ్గరగా)కి వచ్చేసున్న వేళలోనూ పాత తీరు లోనే కేసీఆర్ ను ఉతుకుడు ప్రోగ్రాం పెడితే ఎంతవరకు బాగుంటుందని పరిశీలకులు అంటున్నారు. తాజాగా షాద్ నగర్ నియోజకవర్గం లోని కొందుర్గు మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి

మిగతా 2వ పేజీలో...

# గులాబీ కోటలో దేశం పోకడలు!

- బీఆర్ఎస్ ఆఫీసులో టీడీపీ విధానాలు!
- పూర్తి ప్రణాళికతో ముందు కెళ్లాలని కేసీఆర్ యోచన
- రుణమాఫీ అందని రైతుల వివరాలపై స్పెషల్ ఫోకస్
- హైడ్రా బాధితుల కోసం మరో ప్రత్యేక లీగల్‌సేల్
- కార్యకర్తలకు, మీడియాకి ప్రత్యేక భోజనాలు







(నీలగిరివార్త - తెలంగాణ బ్యూరోచీఫ్)
తొమ్మిదేళ్లు అధికారంలో ఉన్న పార్టీకి పెద్దగా ప్రియారిటీ ఇవ్వని బీఆర్ఎస్ ఇప్పుడు పార్టీలో సమూల మార్పుల దిశగా అడుగులేస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు పార్టీయే ప్రభుత్వం అంటూ అడపాదడపా మినహా పెద్దగా తెలంగాణ భవన్‌లో హడావుడి ఉండేది కాదు. ఇప్పుడు ఒక పూర్తి ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని కేసీఆర్ నిర్ణయించారు. పార్టీ నిర్మాణం, కార్యాలయ కార్యకలాపాల విషయంలో తెలుగుదేశం పార్టీ ఇప్పటికీ చాలా సిస్టమేటిక్ గా ఉంటుంది. అధికారంలో ఉన్న లేకపోయినా తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ విధానం గురించి అన్ని పార్టీల నేతలు మాట్లాడుకుంటారు. ఇప్పుడు కేసీఆర్ కూడా గతంలో రెండు దశాబ్దాల పాటు తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా, ఎన్టీఆర్ ట్రస్ట్ మెంబర్‌గా, తెలుగుదేశం పార్టీ కార్యాలయ బాధ్యులుగా పని చేసిన రావుల చంద్రశేఖర్ రెడ్డి ని ప్రస్తుతం తెలంగాణ భవన్ ఇన్చార్జిగా నియమించారు. తెలుగుదేశం పార్టీలో నేతల ప్రెస్ మీట్లకు ముందు ఎలాగైతే పార్టీ నుంచి కొంత సమాచారం అందిస్తారు. ఇప్పుడు అలాంటి ప్రాక్టీస్ మొదలుపెట్టారు. నిత్యం ఎవరో ఒక నేత తెలంగాణ భవన్‌లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. ప్రజలకు సంబంధించిన అంశాలపై రోజు కనీసం రెండు మూడు ప్రెస్ మీట్ అయినా ఉంటున్నాయి.

**కార్యకర్తలకు, మీడియా సిబ్బందికి ప్రత్యేకభోజనాలు**

వచ్చిపోయే కార్యకర్తలకు, మీడియా సిబ్బందికి ప్రత్యేకంగా భోజనాలు కూడా ఏర్పాటు చేయించారు. పార్టీ కార్యకర్తల మెంబర్‌షిప్‌తో పాటు వచ్చే ఇన్సూరెన్స్

మిగతా 2వ పేజీలో...

# ప్రకాశం జిల్లాలో ప్రగతి ఎక్కడ?

- 90శాతం నిరుద్యోగం
- 96శాతం కరువు
- 56శాతం ఆకలిచావులు
- 75శాతం వలసలు
- ముహూర్తాలే తప్ప ముందుకు సాగని వెలిగొండ..!



కంచర్ల నాగేశ్వరరావుగౌడ్
(నీలగిరివార్త - బ్యూరో ఇన్‌చార్జ్)
'ప్రకాశం'లో సహజ వనరులకు కొరతలేకున్నా కొందరు అజ్ఞానంతో కూడిన కుల రాజకీయ నాయకులే నేటి పాలకులవడమే ప్రకాశం అభివృద్ధికీ వెలుగు రేఖలు ప్రసరించడం లేదు. ఈ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్న ఒక్క కారణంతో ప్రకాశంజిల్లా ఏర్పాటు చేశారు. అయితే ఏ క్షణంలో జిల్లా పురుడు పోసుకుందో కానీ.. ఇప్పటికీ అభివృద్ధి సాధించలేక పోయింది. దీన్నికీ తోడు జిల్లాలో 90% నిరుద్యోగం.. 96%కరువు.. 56%ఆకలి చావులు.. 75%వలసలు తప్ప చెప్పుకోవడానికి ఏమీ మిగల్లేదు. సుమారుగా నాలుగున్నర దశాబ్దాలుగా ఇదే ధీన పరిస్థితి. ప్రకాశం జిల్లా శాశ్వత అభివృద్ధి,

మిగతా 2వ పేజీలో...

# రెక్కలు తొడుగుతున్న రేట్లు!

- ఏం కొనేటట్టులేదు ఏం తినేటట్టులేదు ఇంకెక్కడి పండుగలురా! బాబోయ్?
- పండుగ చేసుకోవడం పక్కనపెట్టి పెరిగిన ధరలతో ఏం తిని బతకాలి?
- దసరా, దీపావళి పండుగలకు నిత్యావసరాలు షాక్!
- వంటనూనెలు, కూరగాయల ధరలైతే సరే సరి!

2లో



# రేవంత్.. కేసీఆర్ జపం!

మొదటిపేజీ తరువాయి..

రేవంత్ ఎప్పటిలానే గత ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అప్పటి ప్రభుత్వ విధానాల్ని విమర్శించారు. తమ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్ని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో భ్రష్టు పట్టిన విద్యాశాఖను ప్రక్షాళన చేసేందుకు ఆ శాఖను తన వద్దే ఉంచుకున్నట్లు చెప్పిన రేవంత్ టీచర్ల కష్టాల్ని గుర్తించి 21 వేల మందికి పదోన్నతులు ఇచ్చాం. బదిలీలు చేపట్టాం. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల విధి నిర్వహణకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తున్నాం అని చెప్పటం బాగానే ఉన్నా ఈ సందర్భంగానూ కేసీఆర్ ను మాటలతో ఉతుకుడు ప్రోగ్రాం చేపట్టటం అంతగా సూట్ కాలేదన్న వాదన వినిపిస్తోంది. తెలంగాణ డెవలప్ మెంట్ పేరుతో కేసీఆర్ పదేళ్ల కాలంలో రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేశారని రూ.7 లక్షల కోట్లు అప్పు చేసినట్లుగా పేర్కొన్నారు. పేద పిల్లలకు విద్యను అందించాలని మాత్రం అనుకోలేదంటూ మండిపడ్డారు. గురుకులాలకు ఏటా రూ.10 కోట్లు ఇచ్చినా కనీస సౌకర్యాలు సమకూరేవని ఎస్సీలను చెప్పులు కుట్టుకోమని ఎస్టీలు పందులు పట్టుకోమని బీసీలు గొర్రెలు బర్రెలు కాయమని చేపలుపట్టమని గౌడన్నలు ఈదులు గీసుకోమని చెప్పారంటూ మండిపడ్డారు. బీసీ ప్రజలు గొర్రెలు బర్రెలు కాస్తూ బతకాలా? మీ కుటుంబంలో మాత్రం కొడుకు అల్లుడికి మంత్రుల ఉద్యోగాలు బిడ్డకు ఎమ్మెల్సీ తోడల్లుడి కుమారుడికి ఎంపీ సీటు ఇప్పించుకున్నారు. మేం సమతా మార్గంలో ముందుకు వెళుతుంటే బీఆర్ఎస్ నేత మాజీ ఐపీఎస్ అధికారి ప్రవీణ్ కుమార్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గురుకుల సొసైటీ కార్యదర్శిగా పని చేశారు కదా? మీ హయాంలో గురుకుల పాఠశాలల్లో అసౌకర్యాలపై చర్యలు ఎందుకు చేపట్టలేదు? అని ప్రశ్నించారు సీఎం రేవంత్. ఈ ప్రశ్నలు బాగానే ఉన్నా వాటికి సమాధానంగా తమ పాలనను చూపించాల్సిన అవసరం సీఎం రేవంత్ మీద ఉందన్న విషయాన్ని ఆయన మర్చిపోతున్నారు. ఇంకెంతకాలం ప్రశ్నలు? తన పాలనతో సమాధానాలు చూపించాల్సిన బాధ్యత ఆయన మీద ఉందన్న విషయాన్ని మర్చిపోకూడదు. విమర్శలు ఒక స్థాయి వరకు మాత్రమే బాగుంటాయన్నది రేవంత్ ఎప్పుడు గుర్తిస్తారు. ముఖ్యమంత్రిగా రేవంత్ బాధ్యతలు చేపట్టిన మొదట్లో కేసీఆర్ కాస్త మాట్లాడినా ఆ తర్వాత నుంచి మాట్లాడటం మానేశారు. ఆ మాటకు వస్తే ఆయన రాజకీయానికి దూరంగా ఉన్నట్లుగా వ్యవహరిస్తూ ఫాంహౌస్ కు పరిమితం అయ్యారు. ఇలాంటి వేళలో.. గత పాలకుడ్ని మరపించేలా వ్యవహరించాల్సిన రేవంత్ కేసీఆర్ పాలనను గుర్తు చేసుకునే అవకాశాన్ని ప్రజలకు ఇవ్వటం ఇప్పుడో చర్చగా మారింది. హైడ్రా కావొచ్చు, మూసీ ప్రక్షాళన కావొచ్చు, రియల్ ఎస్టేట్ తిరుగోమనం కావొచ్చు ఇవన్నీ ప్రభుత్వానికి ప్రతికూల అంశాలే. రాజకీయాల్లో చురుకుగా ఉండాల్సిన ప్రతిపక్ష నేత వాన ప్రస్థానానికి వెళ్లినట్లుగా వ్యవహరిస్తున్న వేళ తనకు మరెవరూ ప్రత్యామ్నాయం లేరన్న భావనను కలిగించటం అవసరం కదా? ఇప్పటికి కేసీఆర్ ను ఆయన పాలనను దూషించటం వల్ల వచ్చే కొత్త లాభం ఏమిటి? అన్న ప్రశ్నలు చాలా అవసరం. ఈ విషయాన్ని రేవంత్ ఎంత త్వరగా గుర్తిస్తే ఆయనకే అంత మంచిదని రాజకీయపరిశీలకులు అంటున్నారు.

# గులాబీ కోటలో దేశం పోకడలు!

మొదటిపేజీ తరువాయి..

కోసం ప్రత్యేక విభాగం, పబ్లిక్ రిలేషన్స్, సోషల్ మీడియా కోసం మరొక వింగ్, రోజువారి కార్యకలాపాల కోసం మరికొంతమందిని ప్రత్యేకంగా నియమించారు. వీటితోపాటు త్వరలోనే కార్యకర్తలకు శిక్షణ తరగతులు కూడా ప్రారంభిస్తున్నట్లు గా సమాచారం. వీటన్నిటికీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటీఆర్ తెలంగాణ భవన్ లోనే అందుబాటులో ఉంటున్నారు. మాజీ మంత్రులు కూడా తమ జిల్లాలకు నియోజకవర్గాలకు సంబంధించిన కార్యకర్తలతో తెలంగాణ భవన్‌లో సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇక వీటితోపాటు రుణమాఫీ అందని రైతుల వివరాలు సేకరించడానికి మరో స్పెషల్ సెల్, హైడ్రా బాధితుల కోసం ప్రత్యేక లీగల్‌సేల్, సోషల్ మీడియా ప్రతినిధులను అరెస్టు చేస్తే వారికి వెంటనే న్యాయ సాయం అందించడానికి మరి కొంతమంది ఇలా తెలంగాణ భవన్ ను ఫుల్ బిజీ చేశారు కేసీఆర్.

# తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు సాయిబాబా

- తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసాడు
- అధ్యాపకుడు, హక్కుల నేత, ఉద్యమకారుడు



తెలంగాణ ఉద్యమానికి బీజం పోసి, రాష్ట్రం సిద్ధించడానికి కారణమైన ఉద్యమ నేత ప్రొఫెసర్ జిన్ సాయిబాబా. ఆదివాసీ హక్కులు, ప్రజాస్వామిక, పౌర హక్కులతో పాటు, రాజకీయ ఖైదీల విడుదల కోసం అమరుడు సాయిబాబా చేయూత నివ్వని పోరాటం దేశంలో లేవని చెప్పడం అతిశయోక్తి కాదు. ఆయన మరణ వార్త విని తల్లడిల్లనివారు లేరు. రాష్ట్రం లోని దేశం లోని అన్ని ప్రజాస్వామిక సంఘాలు, కమ్యూనిస్టు పార్టీలు సాయిబాబాను స్మరించాయి. నివాళులు అర్పించారు.

**అమలాపురం నుంచి ప్రస్తావన.**

తూర్పు గోదావరి జిల్లా అమలాపురం పట్టణ సమీపం లోని జల్లుపల్లి గ్రామంలోనీ సాధారణ రైతు కుటుంబంలో 1967లో గొగరకొండ నాగ సాయిబాబా జన్మించారు. ఐదు ఏళ్ల వయస్సులో కండరాల జబ్బుతో కాళ్ళు చచ్చుపడిపోయాయి. వీల్ చైర్ కి పరిమితం అయ్యారు. అమలాపురం సెయింట్ జాన్ పాఠశాలలో ప్రాథమిక విద్యను, శ్రీకోనసీమ భానోజీ రాయర్స్ కాలేజిలో డిగ్రీ, హైదారాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఎం.ఏ చదివారు. డిల్లి యూనివర్శిటీలో పీహెచ్‌డీ చేసి అక్కడే రామ్‌లాల్ ఆనంద్ కాలేజీలో ప్రొఫెసర్ గా పనిచేసారు. తల్లి సూర్యకుమారి 2020 ఆగస్టులో కాన్సర్‌తో చనిపోగా, సోదరి భవాని పీపుల్స్‌వార్ చేరి ఎన్కౌంటర్‌లో అమరురాలు అయింది. సోదరుడు రాం దేవ్, బార్య వసంత కుమారి, కూతురు మంజీరా వున్నారు. తల్లి మరణించే సమయానికి సాయి బాబా నాగపూర్ జైల్‌లో వున్నారు. కానీ తల్లిని కడసారి కూడా చూసుకోవడానికి ఈ ప్రభుత్వాలు, చట్టాలు అనుమతించలేదు ఈ ప్రజాస్వామిక దేశంలో.

**తెలంగాణ లొల్లిలో..**


తూర్పు గోదావరి జిల్లాకు చెందిన సాయి బాబా తెలంగాణ సాధన లొల్లికి అంకురార్పణచేసారు. ఉద్యమానికి ఊపిరి పోశాడు. ఈ రోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అంటే ఆయన రగల్చిన అగ్గిరవ్వే కారణం. మలిదశ ఉద్యమానికి ప్రాణం పోశారు. అఖిల భారత ప్రజా ప్రతిఘటన వేదిక కన్వీనర్‌గా 56 ప్రజాసంఘాలతో వరంగల్ డిక్లరేశన్ ప్రకటించేసారు. 1998 జులై 5, 6 తేదీలలో సదస్సు జరిగింది. రెండు రోజులు జరిగిన ఈ సదస్సులో గద్దర్, వరవరరావు, జయ శంకర్, కేశవరావు జాదవ్, లాంటి మేదావులు ఎందరో పాల్గొన్నారు. ఈ వేదికస్ఫూర్తితో హైదారాబాద్ లో " తెలంగాణ జన సభ" ఏర్పడింది. కాశ్మీర్ ప్రాంత నాయకుడు యాసిన్ మాలిక్ ప్రత్యేకంగా వచ్చి ప్రసంగించారు. ఆకుల భూమయ్య కన్వీనర్ గా 20 మంది రాష్ట్ర కమిటీ సభ్యులుగా కార్యవర్గం ఏర్పడింది. చివరికి జన సభ ముఖ్య నాయకులు ఆకుల భూమయ్య, కనకచారి, బెల్లి లలిత లాంటి వారు ఎందరో హత్యలకు గురయ్యారు. జన సభ త్యాగాల పునాదుల మీద టీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించింది అని చెప్పవచ్చు. అంతే కాకుండా 1993లో రాజకీయ ఖైదుల విడుల కోసం 35 రోజుల నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఇలా తన జీవితం ప్రజాస్వామిక హక్కుల కోసం ధారపోసిన ప్రజల మనిషి సాయిబాబా.

**జైల్ జీవితం..నరకం కూపం**

సాయిబాబాకు మావోయిస్టు పార్టీతో సంబంధాలు ఉన్నాయనే నెపంతో 2014లో అరెస్టు చేసారు. సుమారు తొమ్మిది ఏండ్లు నరకం లాంటి జైల్ జీవితం అనుభవించారు. 90 శాతం వికలాంగుడు అయినా సాయిబాబా అనుభవించిన జైల్ జీవితాన్ని ఊహించుకోవచ్చు. స్వతహాగా స్నానం కూడా చేసుకోలేని ఆయన 9 యేండ్ల జైల్ జీవితం ఎలా గడిచిందో ? ఇవి చాలవన్నట్టు 2017లో ఘడ్చిరోలి జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించింది. చివరికి హైకోర్టు, సుప్రీం కోర్టు కేసును కొట్టి వేయడంతో ఈ ఏడాది మార్చిలో విడుదల అయ్యారు. ఎలాంటి తప్పు చేయకున్నా 9 ఎండ్లకు పైగా జైల్ లో వున్నారు. ఈ కాలంలోనే 20కి పైగా వ్యాధులు వెంటపడి వేధించాయి. తుదకు ఈ నెల 12 న అసువులు భాసారు. కండ్లను ప్రసాద్ కంటి ఆస్పత్రికి, దేహాన్ని గాంధీ మెడికల్ కాలేజికి కుటుంబ సభ్యులు అప్పగించారు.

**ప్రముఖుల సంతాపం**

సాయిబాబా మృతి పట్లా ఎందరో ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. కొందరు ఇది రాజ్యం చేసిన హత్యగా ఘాటుగా విమర్శించారు. భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు నారాయణ దశార అలాయి బలాయి కార్యక్రమాన్ని బహిష్కరించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు గవర్నర్ బండారు దత్తాత్రేయ ఈ ప్రభుత్వంలో భాగ మని పేర్కొన్నారు. మంత్రి సీతక్క, మాజీ మంత్రి హరీష్ రావు, సిపిఎం నాయకుడు వీరభద్రమ్, న్యూ డెమోక్రసీ నాయకు చంద్రన్న, సాదినేని వెంకటేశ్వర్లు, హరగోపాల్, పౌర హక్కుల నాయకుడు నారాయణ రావు. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకుడు గట్టయ్య, లాంటి వారు ఎందరో సంతాపం ప్రకటించారు.



**పోతుల పరంధాం కుమార్**
నీలగిరివార్త - పొలిటికల్‌బ్యూరో

# ఏం కొనేటట్టులేదు ఏం తినేటట్టులేదు!

- ఇంకెక్కడి పండుగలురా! బాబోయ్?
- పండుగ చేసుకోవడం పక్కనపెట్టి పెరిగిన ధరలతో ఏం తిని బ్రతకాలి?
- దసరా, దీపావళి పండుగలకు నిత్యావసరాలు షాక్!
- వంటనూనెలు, కూరగాయల ధరలైతే సరే సరి!

(నీలగిరివార్త - తెలంగాణ బ్యూరోచీఫ్)



దసరా వేళ సామాన్య, మధ్య తరగతి ప్రజలలో పండుగ వాతావరణం కనిపించని నేపథ్యం. నిత్యావసర వస్తువుల ధరలు, నూనెల ధరలు తగ్గుతాయని భావిస్తే అందుకు భిన్నంగా ఆకాశాన్ని తాకడం ప్రతి ఒక్కరినీ షాక్‌కు గురిచేస్తోంది. ఇప్పటికే కూరగాయల ధరలు విపరీతంగా పెరిగి కొనుగోలు చేయాలంటేనే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

**బాగా పెరిగిన వంట నూనెల ధరలు**

ఇక ఈ సమయంలో పండుగ వేళ నిత్యవసర వస్తువుల ధరలు, నూనెల ధరలతో పండుగ పూట ఎటువంటి పిండివంటలు చేసుకునే పరిస్థితి లేదని సామాన్య ప్రజలు అంటున్నారు. దసరా, దీపావళి వంటి పెద్ద పండుగల సమయంలో వంట నూనెల ధరలు భారీగా పెరిగాయి. దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం సుంకం పెంచడంతో వంటనూనెల ధరలు భగ్గుమంటున్నాయి అని తెలుస్తుంది పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావం కూడా వంట నూనెలపై పడుతుంది. గత 15 రోజులుగా చూస్తే ఒక్కో కంపెనీ తమ బ్రాండ్ కిలో వంట నూనె పై పది రూపాయల నుంచి 30 రూపాయల వరకు ధరలను పెంచింది. గత రెండు సంవత్సరాలలో ఎప్పుడు లేని విధంగా వంటనూనెల ధరలు విపరీతంగా పెరగడం సామాన్య మధ్యతరగతి ప్రజలకు అశనిపాతంగా మారింది.

**ఇంకా ధరలు పెరిగే అవకాశం**

దసరా, దీపావళి రోజులలో మాత్రమే కాదు వంటనూనెల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉంటే పెరిగిన వంటనూనెల ధరల వివరాల్లోకి వెళితే వేరుశనగ నూనె ధర లీటరుకు 160, రైస్ బ్రాన్ ఆయిల్ ధర లీటరుకు 135 రూపాయలు, పామోలిన్ ఆయిల్ ధర 125 రూపాయలు, అలాగే సన్ఫ్లవర్ ఆయిల్ ధర లీటరుకు 130 రూపాయలుగా ఉంది.

**నిత్యావసరాల ధరలు**
**20 నుండి 50 శాతానికి పెంపు**

ఇక నిత్యావసరాల ధరలు 20 శాతం నుండి 50 శాతానికి పెరగడంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేయాలంటే ఇబ్బందులు పడుతున్నారు. ఇక పప్పు, ఉప్పు, చింతపండు ఇలా ప్రతి ఒక్కటి రేట్లు పెరిగిన నేపథ్యంలో మండిపోతున్న నిత్య అవసరాల ధరలతో ధరల బాదుడుకు లబోదిబోమంటున్నారు.

**పెరిగిన ధరలతో సతమతం!**

ఇక కూరగాయలు ఏది ముట్టుకున్నా కిలోకు 70 రూపాయల నుంచి 100 రూపాయల వరకు ఉండడం కూడా ఇబ్బంది కలిగిస్తుంది. తాజా పరిణామాలతో బియ్యం రేట్లు కూడా పెరిగే అవకాశాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. దసరా, దీపావళి వంటి పెద్ద పండుగల వేళ కాయకష్టం చేసుకుని బ్రతికే సామాన్యులు పండుగ చేసుకోవడం పక్కనపెట్టి పెరిగిన ధరలతో ఎలా బ్రతకాలి? అన్న ఆవేదనలో కొట్టుమిట్టాడుతున్నారు.

# ప్రకాశం జిల్లాలో అనుమతులు నిల్.. అక్రమాలు ఫుల్!

- నోటీసులకే పరిమితం.. చర్యలు శూన్యం?
- ఫిర్యాదులపై అధికారుల పొంతన లేని సమాధానాలు
- కాసులు ఇస్తే సై.. కన్నెత్తి చూడరు?

కంచర్ల నాగేశ్వరరావుగౌడ్
(నీలగిరివార్త - బ్యూరో ఇన్‌చార్జ్)

జిల్లాలోని ఒంగోలు,మార్కాపురం,కనిగిరి మున్సిపాలిటీలో అనుమతి లేని అక్రమ నిర్మాణాలు రోజురోజుకు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.ఎలాంటి అనుమతులు లేకుండా కొంతమంది భవనాలు నిర్మిస్తుంటే,మరి కొంతమంది పూర్తిస్థాయి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా భవన నిర్మాణాలు చేపడుతున్నారు.పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అనుమతి లేని భవనాల పై నూడా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.కేవలం నోటీసులకే అధికారులు పరిమితమవుతున్నారు.తగు చట్టపరమైన చర్యలు తీసుకోకుండా మీన మేసాలు లెక్కిస్తున్నారు.నోటీసులు ఇచ్చాము,మా పని అయిపోయింది..? అన్నట్లు పలు మున్సిపాలిటీల అధికారులు వ్యవహరిస్తున్నారు.ఎవరైనా గట్టిగా ప్రశ్నిస్తే ఉన్నతాధికారులకు అక్రమ భవనాల నిర్మాణాల గురించి



ఫిర్యాదు చేశామని వారు పట్టించుకోవడం లేదంటూ తప్పును వారి పై నెడుతుండటం గమనార్హం.ఏ పట్టణంలో-నైనా అభివృద్ధి కోసం పోటీపడి తమ పట్టణాన్ని ఆదర్శవంతంగా పట్టణంగా తీర్చిదిద్దాలి అనుకుంటారు.కానీ ఒంగోలు,మార్కాపురం,కనిగిరి వంటి మున్సిపాలిటీలు అందుకు భిన్నంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ అక్రమాల్లో 'తమకు తామే సాటి తమకు లేరు పోటీ 'అన్నట్టుగా కొనసాగుతున్నాయి.గతంలో పలుసార్లు మున్సిపాల్ సర్వసభ సమావేశాలల్లోసభల్లో అక్రమ నిర్మాణాలపై అధికారులకు పలుసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు చలనం మాత్రం లేదు కేవలం నోటీసులకే పరిమితం అయిపోయారు అని పట్టణవాసులు విమర్శిస్తున్నారు.అక్రమ నిర్మాణాల పై పలు పత్రికల్లో ప్రచురించిన గాని అక్రమ నిర్మాణాల పై ఇంతవరకు ఇలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

**కాసులు ఇస్తే సై!**

నూడా పలు మున్సిపాలిటీలో నిర్మాణాలు నిర్మించాలి అంటే అనుమతులతో పనిలేదు అధికారుల చేతులు తడిపితే చాలు అక్రమ నిర్మాణాల పై వారి అండ దండలు ఉంటాయని పట్టణవాసులు అనుకుంటున్నారు.పట్టణంలో విధులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు తమ విధి నిర్వహణను మరిచి కాసులకు కక్కుర్తిపడుతున్నారు.పట్టణాలలో ఎవరైనా చిన్నపాటి నిర్మాణం చేపడితే చాలు అనుమతులు లేవంటూ నానా హంగామా చేసి కూల్చివేతలు చేపట్టే అధికారులకు ఒంగోలు,మార్కాపురం, కనిగిరి వంటి ప్రధాన పట్టణాలలో అక్రమంగా చేపడుతున్న పలు నిర్మాణాలు కంటికి కనిపించడం లేదా అని పట్టణ వాసులు ప్రశ్నిస్తున్నారు.నిబంధనలు అతిక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదు అని అధికారులు పాలు మార్లు చెప్పిన కేవలం మాటల వరకే నా పరిమితం అని పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

# 1950 రాష్ట్రపతి ఉత్తర్వును రద్దు చేయాలి



- డాక్టర్ కూచిపూడి బాబూరావు
- హిందూమతం వల్లే దేశంలో కుల వివక్ష : డాక్టర్ పులుగుజ్జు సురేష్
- అభివృద్ధి చెందిన దేశాల్లో హిందూ మతం లేదు : జోస్ డేనియల్
- మతం మెలికను కూకటివేళ్ళతో పెకిలించాల్సిందే : పీఏయఫ్ఐ

కంచర్ల నాగేశ్వరరావుగౌడ్
(నీలగిరివార్త - బ్యూరో ఇన్‌చార్జ్)

భారతదేశంలో అభివృద్ధికి ఆటంకంలా మారిన 'మతం' అనే వేరుని పూకాటి వేళ్ళతో సహ పెకిలిస్తేన్నే దేశంలో కుల వివక్ష తగ్గి కులాల ప్రస్తావన,కుల రాజకీయాలు, మత విద్వేషాలు తగ్గుముఖం పట్టి రానున్న రోజుల్లో భారత దేశం అగ్రగామి అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలుస్తుంది అనడంలో సందేహమే లేదంటూ శనివారం విశ్రాంత అదనపు డిజిపి కూచిపూడి బాబూరావు నాయకత్వంలో ప్రతినిధి బృందం సభ్యులు ఢిల్లీలో జస్టిస్ కె.జి. బాలకృష్ణన్‌ను స్వయంగా కలిసి" మతం అనే మెలిక "ద్వారా బలహీన వర్గాల వారికి జరుగుతున్న అన్యాయంపై నిరుపేద ప్రజలు ఎదుర్కొంటున్న జీవన సమస్యల పై పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా ఆధ్వర్యంలో చేపట్టిన సర్వే ఆధారాలను కె.జి.బాలకృష్ణన్‌కు వినతి పత్ర రూపంలోఅందించడం జరిగింది. అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో 'అశోక్ జాతీయ అవార్డు 'గ్రహీత విశ్రాంత అదనపు డి.జి.పి. డాక్టర్ కూచిపూడి బాబూరావు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి నేటికీ 77 సంవత్సరాలు అవుతున్నప్పటికీ, దేశంలో భారత రాజ్యాంగం అమలై నేటికీ సరిగ్గా 74 సంవత్సరాలు అవుతున్నప్పటికీ మతం మెలికను దళితుల మెడకు చుట్టి రాజ్యాంగ ఫలాలను దళితులకు దూరం చేస్తున్న 1950లో ఇచ్చిన షెడ్యూల్డు కులాల రాష్ట్రపతి ఉత్తర్వును రద్దు చేయవలసిందిగా ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు.తదుపరి సీనియర్ జర్నలిస్ట్,ప్రముఖ రాజకీయ, సామాజిక విశ్లేషకులు డాక్టర్ పులుగుజ్జు సురేష్ మాట్లాడుతూ ఒక్క భారత దేశంలోనే "హిందూమతం" వుండడం వలన భారతదేశ మంతటా కుల వివక్ష విస్తరించిందని,భారత్‌లో అన్ని మతాలలో కులం వుంటుందని అక్కడ అన్ని మతాలలో జాతి,రంగులను బట్టి వివక్ష వుంటుందని భారతీయులు అధికంగా వలస పోతున్న అభివృద్ధిచెందిన దేశాలలో కూడా నేటికీ కులవివక్ష ఆరంభ మయ్యిందన్నారు. 1950 ఉత్తర్వుల వలన క్రైస్తవ దళితులు షెడ్యూల్డు కులాలకు కల్పించే ప్రభుత్వ పథకాలను పొందలేక పోతున్నారని, అంతే కాకుండా విద్య,ఉద్యోగాలలో కొనసాగుతున్న వివక్షను తొలగించడానికి చర్యలు తీసుకోవాలని,మతం,సంస్కృతి సంప్రదాయాలు ఆయా భౌగోళిక పరిస్థితుల ఆధారంగాన్నే ఉంటాయని, సాంస్కృతిక విషయాలను గుర్తించాలని, అదే కోణంలో భారత దేశంలో క్రీస్తు పూర్వమే నెలకొన్న హిందూ మతాన్ని అందులోని కులాన్ని పరిగణనలోకి తీసుకోవాలని, ఎక్కడో ఇజ్రాయేలులో పుట్టిన క్రైస్తవ మతంలో నేటికీ కులం అనే మాటే లేదని,కాబట్టి భారత దేశంలో క్రైస్తవం లోకి చేరే దళితులకు కుల వివక్ష వుండదనే సూత్రీకరణల ఆధారంగా క్రైస్తవం తీసుకునే దళితులను షెడ్యూల్డు కులాల వారిగా గుర్తించనని చెప్పడం అర్థంలేదంటూ ఇజ్రాయెల్,ఇతర క్రైస్తవ దేశాలలో రంగు,జాతి అను రెండు అంశాలపైనే వివక్ష ఆధారపడి ఉంటుందని అందువల్లనే భారతదేశంతో పోల్చుకుంటే జనాభా లోను, వైశాల్యం లోను తక్కువగా ఉన్నటువంటి ఇతర దేశాలు ఎన్నో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తున్నప్పటికీ మన భారత దేశంమాత్రం కులం,మతం అనే రెండు అంశాలతో పట్టుకొని వేలాడుతూ నిత్యం కుల రాజకీయాలు చేసుకుంటూ దారిద్యరేఖకు అట్టడుగు స్థానంలోకీ దిగిపోతుండడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా దేశంలో మతం అనే మెలికను సంపూర్ణంగా చీల్చి చండాలసిందే అంటూ ఆయన దేశ ప్రజలకు పిలుపునిచ్చారు.చివరగా బ్రదర్ జోస్ డేనియల్ మాట్లాడుతూ మాదిగ, మాల, పరయ, పులయ వంటి కులాల పేరుతో నేటికీ దేశంలో కుల వివక్ష కొనసాగుతూనే వున్నదని ఈ విషయాన్ని 2007 వ సంవత్సరంలో "జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ " రుజువు చేసిందన్న విషయాన్ని ఈ సందర్బంగా డేనియల్ గుర్తు చేశారు.వచ్చే నవంబరులో తెలుగు రాష్ట్రాల పర్యటనలో భాగంగా ఎంక్వయిరీ కమీషన్ చైర్మన్ జస్టిస్ కె జి బాలకృష్ణన్ ఆయన ప్రతినిధిబృందంతో పర్యటించే అవకాశం ఉందని పీపుల్స్ యాక్షన్ ఫారం ఇండియా రాష్ట్ర మీడియా ప్రతినిధి కంచర్ల నాగేశ్వరరావు గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ఫాదర్ అంతోనిరాజ్ ,సిబిసిఐ సెక్రటరీ, బిషప్ వీరాజీ ఇజ్రాయెల్,గోనె సాల్మన్‌రాజ్, సిస్టర్ అనేయ ఫెర్నాండెజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లాలో ప్రగతి ఎక్కడ?

మొదటిపేజీ తరువాయి..

ఉపాధి మార్గాల పెంపునకు ఉపకరించే ఒక్క ప్రాజెక్టును కూడా నాటి వైసీపీ ప్రభుత్వం పూర్తిచేయకపోగా,అప్పటికే మంజూరైన వాటి పనుల్లోనూ పురోగతి కరువైంది.జిల్లా ప్రజలకు,ప్రత్యేకించి పశ్చిమ ప్రాంతానికి అత్యంత కీలకమైన వెలిగొండ ప్రాజెక్టును 2022 అక్టోబర్ 20 నాటికీ నీరిస్తామని ప్రకటించి రెండేళ్ళు పూర్తి అయిన్నప్ప టీకీ తొలి టన్నెల్ నుండి ఇప్పటికీ నీరివ్వలేకపోయారు నేటి రాజకీయ నేతలు కొందరు.

**పేదరికానికి కారణం కుల రాజకీయం**

పేదరికం అనేది సామాజిక,ఆర్థిక సమస్య.ఇది దీర్ఘకాలిక సామాజిక సమస్యగా ఉంది. సమాజంలో ఒక వర్గం కనీస అవసరాలైన ఆహారం,గృహవసతి,దుస్తులు పొందలేని పరి స్థితిని పేదరికం అంటారు.పేదరికంతో బాధపడుతున్న వారిని నిరుపేదలు అంటారు. ఇటువంటి నిరుపేదలను గుర్తించకపోవడమే కాకుండా వారిని మరింత కడు నిరుపేదరికంలోకి నెట్టేయబడుతున్న కొందరు నీచ కులరాజకీయ నేతలే ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ కారకులవుతారంటూ సామాజిక రాజకీయ నిపుణులు వాపోతున్నారు.

**పదేళ్లుగా దొనకొండ కారిడార్‌లో కదలిక కరువు!**

రాష్ట్ర విభజన అనంతరం రాజధానిగా ప్రచారం సాగిన దొనకొండ వద్ద నేటి టీడీపీ ప్రభుత్వం మెగా ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు నిర్ణయించింది.కొన్ని మౌలిక సదుపాయాల కల్పన,వివిధ పరిశ్రమల ఏర్పాటుకు కంపెనీలు రాకపోకలు,నిత్యం కళకళలాడుతూ కనిపించిన దొనకొండ ప్రాంతం వైసీపీ ప్రభుత్వం అధికార నిర్లక్ష్యంతో వెలవెలపోయింది.నేటి ఎన్డీఏ ప్రభుత్వం మంజూరు చేసిన రాగమక్కపల్లి , మాలకొండపురం లలో ఎంఎస్ఎంఈ పార్కులతో పాటు ఇతర చిన్న,మధ్య తరహా పారిశ్రామిక వాడల అభివృద్ధి ముందుకు సాగిన పరిస్థితి లేదు.

**సమస్యల సృష్టికర్తలు అజ్ఞానపు రాజకీయనేతలే!**

ఒక దేశ ప్రగతికి అవరోధంగా నిలిచే ప్రధాన సమస్యల్లో నిరుద్యోగం ఒకటి.చేయడానికి పని లేక..ఉపాధి లేక అర్హతలుండి కొందరు,అర్హతల్లేక మరికొందరు నిరుద్యోగితను ఎదుర్కొంటున్నారు. మరెన్నో ఇతర సమస్యలను సృష్టించే ఈ నిరుద్యోగితకు కారణాలు అనేకం. వాటిల్లో ప్రప్రథమంగా " కొందరు అజ్ఞానంగల రాజకీయనేతలు "నాటి నేటి రాజకీయ పాలకుల సమాలోచితమైన నిర్ణయాలను తీసుకోకపోవడమే గల ప్రధాన కారణం. సమస్యల సుడిగుండంలో ప్రజలను తప్పించలేక కొందరు నీచ అజ్ఞాన రాజకీయ నేతలు కులం, మతం పేరుతో అలర్లు సృష్టించి, ప్రజల్ని పక్కదోవ పట్టించుటకు ఇలా మరికొన్ని చీప్ పాల్టిక్స్ ప్లే చేస్తూ వారి వారి అమూల్యమైన రాజకీయ సమయాన్ని వృధా చేస్తూ ధనార్జన్నే ధ్యేయంగా వచ్చిరాని ప్రజాపాలనతో కాలం నెట్టుకొస్తుంటారు. నేటికీ అధిక శాతం ఓటర్లకు భక్షకులు కావాలంటారే తప్ప.. రక్షకులు కావాలి అని తమ ఓటును నిస్సందేహంగా ఉపయోగించుకోవడం కూడా తెలియకపోవడమే అసలైన నిరుద్యోగ శాశ్వత సమస్యకు గల కారణం.

**ముహూర్తాలే తప్ప ముందుకు సాగని వెలిగొండ!**

జిల్లాలో శాశ్వత అభివృద్ధి పథకాలు,ప్రాజెక్టుల్లో పురోగతి కరువైంది.ఉపాధి మార్గాల పెంపు,ప్రజల జీవన పరిస్థితులు మెరుగునకు ఉపకరించే మౌలిక సదుపాయాల కల్పన నాటి వైసీపీ కాలంలో మాటలు తప్ప చేతల్లో కనిపించ లేదు.నేటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇంచుమించు నాలుగు నెలలు పూర్తివుతున్నా జిల్లా అభివృద్ధి 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా ఉంది.జిల్లా శాశ్వత అభివృద్ధి పథకం వెలుగొండ ప్రాజెక్టు పురోగతి పై నిరుద్యోగం,పేదరికం వంటి శాశ్వత ప్రజా సమస్యల పరిష్కా-రముల కొరకు నేటి అధికార పార్టీ నేతలు స్పందించాలని జిల్లాప్రజానీకం కోరుతోంది.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త





## సాధువులకు, వృద్ధులకు, వికలాంగులకు, అన్నదాన కార్యక్రమం





పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 14.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, దోర్నాల గ్రామ వాస్తవ్యులు, పెద్దదోర్నాల ఎంపీపీ గుమ్మ పద్మజ యల్లేష్ యాదవ్, తనయుడు గుమ్మ ధీరజ్ శ్రీకృష్ణ యాదవ్ జయంతి సందర్భంగా ధీరజ్ ఆత్మకు శాంతి చేకూరాలని సోమవారము శ్రీశైలంలోని సాధువులకు,వృద్ధులకు, పేద ప్రజలందరికీ, వికలాంగులకు, అల్పాహారము, భోజన సదుపాయాలు, ఏర్పాటు చేయడం జరిగింది.మరియు భగవాన్ శ్రీకృష్ణ యాదవ్ అన్నదాన సత్రం నందు, సాధువులకు, వికలాంగులకు, వృద్ధులకు, పేద ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## 50 లక్షల రూపాయలతో నూతన రోడ్లకు శంకుస్థాపన చేసిన గూడూరి ఎరిక్షన్ బాబు





పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 14.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా 50 లక్షలు రూపాయలతోనిర్మించనున్న నూతన రోడ్లకు ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరు. ఎ రీ క్షన్ బాబు సోమవారము శంకుస్థాపన చేశారు. దోర్నాల్లోని పెద్ద మసీదు వీధి, సప్తగిరి హొటల్ బజారు,లహరి హొటల్ వద్ద, గిరిజన స్టోర్ బజారు, కొత్త మసీదు బజారు,లకు నూతన రోడ్డుకు ఎ రీ క్షన్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో. నాసర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువ. మల్లికార్జున్ రెడ్డి, టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి బట్టు. సుధాకర్ రెడ్డి, మైనార్టీ సెల్ నాయ కులు షేక్ మాబు,టిడిపి నాయకులు షేక్. మంజూరు, వల్లభనేని. కాశయ్య, రఫీ, మౌలాలి, ఇస్మాయిల్, పూల బాబు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 10 లక్షల రూపాయలతో ఆయన ముక్కుల గ్రామంలో నూతన రోడ్డుకు శంకుస్థాపన



పెద్ద దోర్నాల అక్టోబర్ 14.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, పల్లె పండుగ పంచాయితీగా వారోత్సవాల్లో భాగంగా 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న నూతన రోడ్డుకు అధికారులు పి ఎస్. ఏ.వి.ఎస్.కే. బ్రహ్మాచారి,భార్గవి, శేషి రెడ్డి, సోమవారం శంకుస్థాపన చేశారు. సాన్య కొమ్ము కాశిరెడ్డి, రామ సుబ్బారెడ్డి, ఇంటి దగ్గర నుండి, ఎక్కంటి. నర్సిరెడ్డి ఇంటి వరకు, మరియు కడప రాజు పల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలు నూతన రోడ్డుకుశంకుస్థాపన చేశారు. కర్యావుల.వెంకయ్య ఇంటి దగ్గర నుండి కర్యావుల. పెద్దిరాజు ఇంటి వరకు రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి. జంగిలి.పిచ్చయ్య, పొందుగుల. కోటిరెడ్డి, తంగిరాల.చెన్నారెడ్డి, బోళ్ల. బాలకృష్ణారెడ్డి, ఎక్కంటి. నర్సిరెడ్డి, సాని కొమ్ము. రామ సుబ్బారెడ్డి, దరగయ్య, గ్రామ ప్రజలు, టిడిపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తాగు నీటిలో ఫ్లోరైడ్ పట్టించుకోని అధికారులు

ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతినిది:

పోలవరం నియోజక వర్గంలో జీలుగుమిల్లి మండలం తాటి యాకుల గూడెం పంచాయతీ శివారు ఉదయబాస్కర కాలనీ లో త్రాగు నీటిలో సుద్ధ( ఫ్లోరైడ్) వస్తుంది ఈ నీరు తాగటం వలన ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారు ఈలాంటి నీళ్ళు తాగటం వలన ఎముకులు పెళ్ళు బారి కాల్షియం తగ్గిపోతుంది పేగుపూత టైపాయిడ్ వంటి రోగాలు వచ్చే అవ కాశం ఎక్కువ ఉంది ఇక్కడి ప్రజలు మంచి నీళ్ళ కోసం సమీ పంలో ఉన్న పొలాల్లో బోర్ల వద్దకు వెళ్లి తెచ్చుకుంటున్నారు ప్రభుత్వం పోలవరం నియోజక వర్గంలో ఉన్న అన్ని పంచాయ తీలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మౌలిక సదు పాయాల కల్పన కోసం పంచాయతీరాజ్ శాఖ నుంచి 23 కోట్ల రూపాయలు కేటాయించారు ఆ నిధులను మౌలిక సదుపా యాల కల్పనలో భాగంగా ప్రత్యేకంగా గిరిజన గ్రామాల్లో సు రక్షిత మంచి నీరు అందించాలి అధికారుల అలసత్వం పాల కుల పర్యవేక్షణ వైఫల్యం వల్ల గ్రామాల్లో ఇప్పటికీ కూడా (ఫ్లోరైడ్ )సుద్ధతో కూడిన నీళ్ళు త్రాగవలసిన పరిస్థితులు నెలకొని ఉన్నవి ఇంకా కొన్ని మండలాలు అయిన వేలేరు పాడు .కుకునూర్ మండలాల గిరిజన గ్రామాల్లో వాగులు కాలువలులో నీళ్ళు తాగేటి పరిస్థితి దిని వల్ల భయం కరమైన మలేరియా డైయేరియ వంటి వ్యాధులు భారిన పడి చని పోయిన సం దర్భాలు అనేకం కావున ఐటీడీఏ (సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ) కోట రామ చంద్ర పురం వారు దృష్టి సారించి సురక్షిత మంచి నీరు అందించి గిరిజన ప్రాంతాల్లో సమస్యను పరిష్కరిం చాలి.తాటియాకుల గూడెం గ్రామం హరిజన వాడలో కూడా సు ద్ధ నీరు వస్తుంది ఈ నీరు కూడా తాగటానికి అనుకూలంగా లేదు ఇక్కడి ప్రజలు జీలుగుమిల్లి లో ఉన్న వాటర్ ప్లాంట్ల నుంచి మంచి నీరు కొనుక్కొని తాగుతున్నారు గత తెలు గుదేశం ప్రభుత్వంలో 2014 సమస్యను అప్పటి ఎంఎల్ఏ గారి దృష్టికి తీసుకు వెళ్ళగా ఆయన ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద వాటర్ ప్లాంట్ కు 2.80000 రూపాయలు మంజూరు చేశారు ఆ నగదుతో వాటర్ ప్లాంట్కు అవసరమైన మెటీరియల్ సమకూర్చారు దీనిని ఈ ప్రభుత్వ అధికారులు అయిన స్థానిక ప్రజా ప్రతి నిధులైన ఉపయోగంలోకి తీసుకు వస్తే దళితులకు సురక్షిత నీరు అందించిన వారు అవుతారు.

## విజయవాడ వరద బాధితులకు సహాయార్థం భారీ విరాళాలు



పెద్ద దోర్నాల ,అక్టోబర్ 14:

విజయవాడ వరద బాతుల సహాయార్థం ఎర్రగొండపాలెం నియోజకవర్గ, ఐదు మండలాల తరపున 30,85,000/ 30 లక్షల 85 వేల రూపాయల చెక్కును అమరావతి సచివాలయం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి. ఎరిక్సన్ బాబు విరాళాలను అందిం చారు. ఈ సందర్భంగా భారీ విరాళము అందించి వరద బాధి తుల పక్షాన అండగా ఉన్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబుకు విరాళాలు అందించిన వారి నీ అభినందించారు అని పెద్ద దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువ. మల్లికార్జున్ రెడ్డి. టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో



సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లుకుంట గోవిందమ్మకు మద్దతుగా పెద్దకడబూరులో భారీ ర్యాలీ






పెద్దకడుబూరు నీలగిరి వార్త (14 అక్టోబరు)

పెద్దకడుబూరు మండలంకల్లుకుంట గ్రామంలో జరిగిన మానవీయ ఘటనకు నిరసనగా పెద్దకడుబూరు మండలం దళిత సంఘ నాయకులు యువరాజు ముక్కరన్న అర్లప్ప శాంతిరాజు ఆనందు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఎస్సీ కాలనీ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టి గోవిందమ్మకు సంఘీభావం తెలిపారు అనంతరం జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు తక్షణమే అసలైన నిందితులను ఎఫ్ఐఆర్ లో యాడ్ చేసి బి ఎన్ ఎస్ 109,సెక్షన్ 354( బి ),ఎస్సీ ఎస్టీ పిఓఏ 3(2) యాడ్ చేసి నిందితులను రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం గోవిందమ్మ కుటుంబానికి రక్షణ దీర్ఘకాలిక భద్రత చట్టపర మైన మద్దతు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. మానసిక మద్దతు కల్పించాలని కోరారు, 13 రోజుల నుండి ఎమ్మిగనూరు సోమప్ప కూడలి నందు నిరాహార దీక్ష చేస్తున్న గోవిందమ్మ ఆరోగ్యానికి ఏమన్నా జరిగితే పూర్తి బాధ్యత ఎస్పీ,కలెక్టర్ బాధ్యత వహించాలన్నారు.వీరి పిలుపుమేరకు బీఎస్పీ స్టేట్ సెక్రెటరీ మంచాల లక్ష్మీనారాయణ బిఎస్ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ రామతీర్థం అమరేష్ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు కదిరికోట బతుకమ్మ సుమాల చార్లెస్ సుమాల మహానాడు నాయకులు మాల నరసన్న గడ్డం హుసేని రాజోలప్ప, ఎమ్మిగనూరు జేఏసీ నాయకులు పందికొన ఈరన్ విద్యార్థి సంఘ నాయకులు ఉదయ్, అజిత్ బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు సామ్యూల్ బిఎస్ఎస్ నాయకులు ప్రసన్న ర్యాలీలో పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి




ఎమ్మిగనూరు నీలగిరి వార్త (14 అక్టోబరు)

ఎమ్మిగనూరు పట్టణం మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికుల బతుకుల మాత్రం మారడం లేదు అని ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కమిషనర్ గంగి రెడ్డికి వినతిపత్రం అందజేశారు మున్సిపాలిటీలో ఏళ్ల తరబడి పట్టణ ప్రజలు ఆరోగ్యాలను కాపాడేందుకు తమ ప్రాణాలను ప్రాణంగా పెట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పారిశుద్ధ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని చనిపోయిన పారిశుద్ధ కార్మికుల కుటుంబాల లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎస్ బాలరాజు ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి సత్తన్న డిమాండ్ చేశారు పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి సంవత్సరము దసరా పండుగ ముందు మున్సిపాలిటీ కాం ట్రాక్టు రెగ్యులర్ కార్మికులకు రెండు జతలు బట్టలు సబ్బులు నూనె బ్లౌజ్లు పాదరక్షలు కార్మికులకు ఇవ్వాలని అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు పట్టణ నాయ కులు ఎస్ బాబు దినాకర్ నాగేష్ అశోక్ రాజు నరసింహులు భాస్కర్ చంటి భీమన్న మార్టిన్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యాశాఖ మాత్యులు, సత్య కుమార్ యాదవ్‌ను మర్యాదపూర్వకముగా కలిసి సన్మానించిన ఎన్డీఏ కూటమి నాయకులు





పెద్ద దోర్నాల అక్టోబర్ 14:

ఆంధ్రప్రదేశ్ సచివాలయం నందు ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మాత్యులు, సత్య కుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకముగా కలిసిన ఎర్రగొండపాలెం నియో జకవర్గ పర్యటన సందర్భంగా ఎర్రగొండపాలెం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగండ్ల. శ్రీనివాసులు, ఎన్డీఏ కూటమి ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి. ఎరిక్షన్ బాబు , ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి ఎనుముల నాగేశ్వరరావు, ఎర్రగొండపాలెం మండల అధ్య క్షులు మాదాల. సూర్యనారాయణ, పెద్ద దోర్నాల మండల బిజెపి అధ్యక్షులు సూరవరం. గండి వీరారెడ్డి, ఎర్రగొండ పాలెం టిడిపి మండల అధ్యక్షులు చేకూరి. సుబ్బారావు, పెద్దా రవీడు మండల అధ్యక్షులు బి. కోటిరెడ్డి, దోర్నాల మండల టిడిపి అధ్యక్షులు ఏరువ. మల్లికార్జున్ రెడ్డి, పెద్దారవీడు టిడిపి మండల అధ్యక్షులు మెట్టు. శ్రీనివాసరెడ్డి, గిరిజన మోర్చా స్టేట్ జోనల్ ఇంచార్జ్ దేశవత్. వెంకటేశ్వర్లు నాయక్, టిడిపి నాయకులు శనగ నారాయణరెడ్డి, రెంటపల్లి సుబ్బారెడ్డి, టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు. సుధాకర్ రెడ్డి, మైనార్టీ నాయకులు షేక్. మాబు, సత్యనారాయణ గౌడ్, మంత్రు నాయక్, కామేపల్లి. వెంకటేశ్వర్లు,కాకర్ల. కోటయ్య, ఎన్డీఏ కూటమి నాయకులు శాలువలతో ఘనంగా సన్మానించారు. తదితరులు పాల్గొన్నారు.

## నల్లగుంట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 14.

పెద్దదోర్నాల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొర్రపోలు పరిధిలోని నల్ల గుంట గ్రామ వైద్యాధికారి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మండల పరిషత్ ప్రాథమి కోన్నత పాఠశాలలో సోమవారం. వైద్య శిబిరం జరిగింది ఈ సందర్భంగా వైద్యాధికారి.డాక్టర్, లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. వర్షాలు విపరీతంగా కురుస్తున్నందువలన, అందరూ కాచి చల్లార్చిన నీరు త్రాగాలన్నారు. పరిసరాలు సుబ్రముగా ఉంచుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, బోదకాలు, మెదడు వాపు వ్యాధులు రాకుండా, ఇంటి పరిసరాల్లో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని ప్రజలకు తెలియజెప్పారు. కూలర్, ఫ్రిజులు, టైర్లు, కొబ్బరి బోండాలలో నీరు లేకుండా చూసుకోవాలని అన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్, లక్ష్మీనారాయణ, సి హెచ్ ఓ గౌస్ మొహిద్దిన్, సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ ఇశ్రాయేలు, సూపర్వైజర్ రాఘ వేంద్రరావు, ఏఎన్ఎం లక్ష్మీదేవి, ఆశలు నాగమ్మ, మల్లేశ్వరి, వెంకటమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుల గణనకు ప్రభుత్వం జీవో జారీ చేసినందుకు హర్షం వ్యక్తం చేసిన బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త:

సమగ్ర కుల గణన జరపాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నామని తెలియజేశారు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. రాహుల్ గాంధీకి ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి కి సమగ్ర కుల గణన జరపాలని జీవో జారీ చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీ కులగణన చేపట్టాలని చేసిన ఇన్నేళ్ల మా పోరాటాలకు ఫలితం దక్కింది మొత్తానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగనన చేయడానికి జీవో విడుదల చేయడం శుభ పరిణామం. ఈ పోరాటంలో మేము భాగం కావడం చాలా సంతోషంగా ఉంది. సమగ్ర కుల గణన జరిగి అన్ని రంగాలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు దామాషా పద్ధతిలో సీట్లు కేటాయించాలని అన్నారు. ఇది రాష్ట్ర అభివృద్ధికి సంకేతం అని రాష్ట్ర ప్రభుత్వాన్ని కొనియాడారు. చిత్తశుద్ధితో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కి కృతజ్ఞతలు తెలియజేశారు అన్ని బీసీ కుల సంఘాలు నాయకులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# దామగుండం అటవీ ప్రాంతంలో వీఎల్ఎఫ్ ( వెరీ లో ఫ్రీక్వెన్సీ ) స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

కేంద్ర నేవి కాదళ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిశీలించారు. వికారాబాద్ సమీపలోని దామగుండం ప్రాంతంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లు మంగళవారం నేవి రాడర్ కేంద్రంకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టనున్నారు. ముందుగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతీయ భద్రత, ఇంటలిజెన్స్ సెక్యూరిటీ బృందాలతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, నావికాదళ అధికారులు సమావేశాన్ని నిర్వహించి తగు సూచనలు, సలహాలు చేశారు. శంకుస్థాపన చేపట్టే కార్య స్థలాన్ని, వికారాబాద్ కలెక్టరేట్లోని హెలిప్యాడ్ పనులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్ , సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి లు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామంలో ఘనంగా దసరా పండు వేడుకలు జరుపుకున్న గ్రామస్తులు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదురింటి ఏసన్న



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా కోటిపల్లి మండలం పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఆదివారం నాడు దసరా పండుగ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఉదయం నుండి ఉత్సాహంగా కుటుంబ సభ్యులతో పండుగ జరుపుకున్న గ్రామస్తులు సాయంత్రం వేళ దసరా ఉత్సవాలు జరిగే ప్రదేశానికి గ్రామ ప్రజలందరు చేరుకుని ఉత్సాహంగా పండుగ జరుపుకున్నారు.ఒక్కరికీ ఒక్కరూ జమ్మి పెట్టుకొని ఆశీర్వాదాలు తీసుకొన్నారు.అలాగే ఆదివారం నాడు గ్రామాలలో సందడి నెలకొన్నది.

# చిన్నారిని ఆశీర్వదించిన నల్లమోతు సిద్ధార్థ



నీలగిరి వార్త / నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

మాడుగుల పల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు నకిరేకల్ రాబర్ట్ ప్రసన్న ల కుమార్తె మిర్యాలగూడలోని ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రసవించడంతో మిర్యాలగూడ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ చిన్నారిని ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ రాష్ట్ర అధ్యక్షుడు అమరార పు తిరుమలేష్, కుక్క డం మాజీ ఎంపీటీసీ శర్మ, తెలంగాణ సాంస్కృతిక కళా విభాగం రాష్ట్ర అధ్యక్షులు రామ కమలహాసన్, ఎన్ ఎస్ ఏ జిల్లా నాయకులు నగరికంటి భాస్కర్, తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకుడు నందిపాటి శ్రీనివాస్ తదితరులు ఉన్నార

# ఘనంగా దుర్గమాత నిమ్మజన వేడుకలు

## దుర్గామాత ఊరేగింపులో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్, తారనగర్, ఆదర్శ్ నగర్ వివిధ కాలనీలలో నిర్వహించిన దుర్గామాత ఊరేగింపు కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మియాపూర్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి ఊరేగింపులో హాజరయ్యారు. ఈ సందర్భంగా నృత్యాలు, మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. కార్పొరేటర్ డీజే స్టెప్పులు వేసి యువతలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి డివిజన్ లో వివిధ కాలనీలలో ఏర్పాటుచేసిన, దసరా నవరాత్రుల్లో విశేష పూజలు అందుకున్న దేవి మాత విగ్రహాల నిమర్జన ఘట్టంలో భాగంగా కన్నుల పండువగా అంగరంగా వైభవంగా ఊరేగింపు కొనసాగుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో ఐక్యమత్యం పెంపొందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి అస్సిసులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, కృష్ణ రెడ్డి, వార్డ్ మెంబర్ కవిత గోపాల కృష్ణ, ఆయా దుర్గా మాత కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత మొగులయ్యకు అండగా రాచకొండ కమిషనర్



హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్14):

పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగులయ్యకి తెలంగాణ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్ మండలం, భాగ్ హయత్ నగర్ సర్వే నెం.159 లో 600 గజాల భూమిని మంజూరు చేయడం జరిగింది. మొగులయ్య సదరు ఫ్లాట్ కు చుట్టూ ఫ్రీ కాస్ట్ గోడ నిర్మించుకున్నారు. ఈ నెల 11వ,తేదీన శుక్రవారం ఉదయం 08:00 గంటల సమయంలో మొగులయ్య తన ప్లాట్ వద్దకు వెళ్లి చూసే సరికి ఉత్తరం వైపు ఉన్న ఫ్రీ కాస్ట్ గోడను గుర్తు తెలియని వ్యక్తులు కూలగొట్టడం జరిగిందని మొగులయ్య ఈ నెల 11వ,తేదీ నాడు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా తక్షణమే స్పందించిన అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపియస్ మొగులయ్య ని సోమవారం ఎల్ బి నగర్ లోని క్యాంపు కార్యాలయంలో కలిసి మాట్లాడి తన భూమి లోని ప్రహరీగోడ ను గుర్తు తెలియని వ్యక్తులు కూల్చి వేయడంతో దానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకుని, తనకు మరల ఫ్రీ కాస్ట్ గోడ పునర్నిర్మాణం కొరకు తగిన తోడ్పాటు గురించి మొగులయ్య నుండి వివరాలను స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆ భూమి పరిరక్షణకు పూర్తి బాధ్యత తీసుకొంటామని ఈ కేసులో తదుపరి విచారణ చేసి గుర్తు తెలియని నేరస్థులను పట్టుకొని చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామని కమీషనర్ హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం కమీషనర్ మొగులయ్యను శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ మనోహర్, హయత్ నగర్ సిఐ పల్స. నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి



మాజీ విద్యాశాఖ మంత్రి ప్రస్తుతం మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిగారిని మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం దగ్గర హృదయపూర్వక కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన నవాబుపేట్ నూతన మండల్ బి ఆర్ ఎస్ నాయకులు అధ్యక్షులు పట్లోల్ల భారత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం స్టేట్ సెక్రెటర్ విజయ్ ,ముఖ్య సలహాదారులు మహ్మద్ గౌస్ నూతన బి ఆర్ ఎస్ మండల్ అధ్యక్షుడు :దయాకర్ రెడ్డి , కార్యనిర్వాహక అధ్యక్షులు :శాంతి కుమార్ ,కార్యనిర్వాహక అధ్యక్షులు :వడ్ల పురుషోత్తం ,ప్రధాన కార్యదర్శి :పోలీస్ మహేష్ రెడ్డి, కార్యదర్శి :అమరేందర్ రెడ్డి కార్యనిర్వాక కార్యదర్శి :బి. మాణిక్ రెడ్డి , కోశాధికారి :ఏం. నరేందర్ రెడ్డి ప్రచార కార్యదర్శి :సి హెచ్ శేఖర్ , ఎస్ సి సెల్ :అధ్యక్షుడు :కావాలి రాజు ,ఎస్ సి సెల్ :ఉపాధ్యక్షుడు:జామ దశరథ్ ,బి బి సి సెల్ ఉపధ్యక్షులు:కే. శ్రీకాంత్ గౌడ్ యువజన విభాగం అధ్యక్షులు :సంతోష్ రెడ్డి , యూవజన విభాగం ఉపాధ్యక్షులు :అభిషేక్ రెడ్డి , సోషల్ మీడియా అధ్యక్షులు :తలారి శేఖర్ , సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి :కే కుమార్ , సోషల్ మీడియా కన్వీనర్ :వినోద్ , విద్యార్థి విభాగం అధ్యక్షులు: దాన అనిల్ కుమార్ . మండల నాయకులు కలవడం జరిగింది . సబితా ఇంద్రారెడ్డి నూతన బిఆర్ఎస్ బృందానికి శుభాకాంక్షలు, సన్మాన కార్యక్రమం చేయండం జరిగింది.

# సర్వే చేసి హద్దులను చూపించిన హయత్ నగర్ తహసీల్దారు జానకి



హయత్ నగర్ నీలగిరి వార్త అక్టోబర్ 14):

పద్మ శ్రీ అవార్డు గ్రహీత కిన్నెర వాయిద్య కారుడు దర్శనం మొగులయ్యకు తెలంగాణ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా ,హయత్ నగర్ మండలం బాగ్ హయత్ నగర్ సర్వే నెంబర్ 159 లో 600 గజాల ప్రభుత్వ భూమిని మంజూరు చేసి ఇవ్వడం జరిగింది.ఆ సదరు ప్లాట్ కు చుట్టూ ప్రహరీగోడ ను నిర్మించుకున్నారు. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆ ప్లాట్ లో ఫ్రీ కాస్ట్ ప్రహరీగోడ ను కూల్చివేశారు. ఈనెల 11వ,తేదీ న శుక్రవారం రోజు ఉదయం ప్లాట్ వద్దకు వచ్చి చూసే సరికి ప్రహరీగోడ ను కూల్చువేయడంతో గుర్తు తెలియని వ్యక్తులపై హయత్ నగర్ పోలీసు స్టేషను లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన హయత్ నగర్ పోలీసులు గుర్తు తెలియని వ్యక్తుల పై కేసు నమోదు చేయడం జరిగింది. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మేరకు మొగులయ్యకు నమ్మకం కలిగించే విధంగా హయత్ నగర్ తహసీల్దారు కె జానకి, హయత్ నగర్ ఇన్‌స్పెక్టర్ పల్స .నాగరాజ్ గౌడ్ సమక్షంలో మరోసారి సర్వే చేసి 600 గజాల స్థలం హద్దులను చూపించడమైనదని, పోలీసులు ప్రహరీగోడను కూల్చి వేసిన సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారని తహసీల్దారు ఒక ప్రకటన లో తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నర్సింహ్మా , వీరన్న ,రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సంపూర్ణ మద్యపాన నిషేధం గ్రామంగా వెలసిన గట్టికల్లు



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

నాలుగు దశాబ్దాలు గా సమస్యాత్మక గ్రామంగా అధికారుల రికార్డులలో నమోదైన గట్టికల్లు గ్రామం, ఐక్యతకు, శాంతికి మారుపేరు అని నిరూపిస్తూ సంపూర్ణ మద్యపాన నిషేధ గ్రామంగా సోమవారం వెలసింది. అన్ని రాజకీయ పార్టీలు యువజన సంఘాలు మహిళా సంఘాల ఆద్వర్యం లో గాంధీ జయంతి సందర్బంగా ఈనెల 2న ప్రారంభించిన మద్యపాన నిషేధ అమలు కోసం ఏకమయ్యారు. మద్యం మహమ్మారితో ఎన్నో కుటుంబాలు ఆగమయ్యాయని ఊరంతా ఒక్కటై ఉద్యమించిన గట్టికల్లు గ్రామ%శీ% 12రోజుల్లో అధికారుల సహకారం తో సోమవారం నుండి సంపూర్ణ మద్యపాన నిషేధ గ్రామంగా రూపు దిద్దుకుంది. గ్రామం లో మద్యం అమ్మినా తాగినా 25000/- రూపాయల జరిమానా మద్య%శీ% అమ్మకాలు జాడ చెప్పిన వారికి 2500/- బహుమానం అని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ ఉద్యమానికి సహకారం అందించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయానికి, సూర్యాపేట ఎక్సైజ్ సిబ్బంది గారికి, ఆత్మకూర్ ఎస్ మండల పోలీస్ సిబ్బందికి, గ్రామపంచాయతీ కార్యదర్శి కి, గ్రామపంచాయతీ సిబ్బంది మీడియా మిత్రులకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ ఉద్యమానికి ఎలాంటి వివాదాలు లేకుండా స్వతహాగా మద్యం అమ్మకాలు బంద్ చేసిన బెల్ట్ షాపుల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఐకమత్యంగా మద్య నిషేధం అమలు చేయడం పట్ల గ్రామస్తులకు అభినందనలు తెలిపారు.

# మర్యాద పూర్వకంగా కెసిఆర్‌ను కలిసిన రవీందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

నా పుట్టినరోజు సందర్భంగా , తెలంగాణ జాతిపిత కేసీఆర్ ని వారి వ్యవసాయ క్షేత్రం లో కలసి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని రవీందర్ యాదవ్ తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని (స్థానిక సంస్థలు) తెలిపారు

## అదనపు కలెక్టర్ సుధీర్





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో (స్థానిక సంస్థలు) జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, ఏ ఓ పర్వీన్ కాతూన్, కలెక్టరేట్ సూపరిండెంట్ సంధ్య, డిప్యూటీ తాసిల్దార్ దీపక్ జాన్సన్ లతో కలిసి స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (55) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో సత్వరమే పరిష్కరించాలని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ మండలం బండమీది తండ గిరిజన విద్యార్థినికి ఎంబిబిఎస్ సీటు

## విద్యలో రాణిస్తున్న గిరిజనులు

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలం మైనంపల్లి బండమీద తండాకు చెందిన రైతు కూలీ బిడ్డ సభవత్ అఖిల ఎంబీబీఎస్ సిటు సాదించినదుకు సోమవారం క్యాంప్ కార్యాలయం నందు దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అఖిలను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో దేవరకొండ మున్సిపాలిటీ చైర్మన్ అలంపల్లి నర్సింహ.పీసీసీ పార్లమెంట్ ఇంచార్జి సిరాజ్ ఖాన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు యునుస్. మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు.సిత్య నాయక్.యూవజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్.యువజన కాంగ్రెస్ నేతలు కుమార్ నాయక్.శివ.గణ్య. మకట్ లాల్. శివ తదితరులు ఉన్నారు.

## దేవరకొండలో రావణ సంహార దహనం





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని మల్లికార్జున స్వామి దేవాలయం నుండి దసరా పండగ పురస్కరించుకొని దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రావణ సంహరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు పగిడిమర్రి రఘురాములు ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేష్ యాదవ్ కోశాధికారి తీరం దాసు కృష్ణయ్య మాట్లాడుతూ రావణ సంహార రావణాసుర సంహార కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామని తెలిపారు. పట్టణానికి చెందిన 20 వార్డు కౌన్సిలర్ బేతాళ భాగ్యలక్ష్మి శ్రీశైలం యాదవ్ 4 లక్షల ఇరవై వేల రూపాయలకు రావణ సంహారాన్ని వేలంపాట ద్వారా దక్కించుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని వేలాదిగా భక్తులు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రముఖులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



నీలగిరి వార్త

స్థానిక సాగర్ రోడ్డు నందు గల వాసవి మాత ఆలయంలో దసరా నవరాత్రుల ఉత్సవాల అనంతరం సోమవారం వాసవి మాత విగ్రహాన్ని అత్యంత వైభవంగా, అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువతులు, మహిళలు యువకులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆడుతూ పాడుతూ కోలాటాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, సహకార సంఘం చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, టీపీసీసీ సభ్యుడు సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊటుకూరు వేమన్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు నీల లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, ఆకుతోట లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు సముద్రాల ధనయ్య, కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్, మండలాధ్యక్షుడు ఊరె జనార్దన్, కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్, కోశాధికారి ముచ్చర్ల కర్ణాకర్, మహిళా సంఘం సభ్యులు గుమ్మడవెల్లి గీత, జిన్నం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ మహా కాలమ్మ శ్రీ శ్రీ తుల్జా భవాని అమ్మవార్లకు నైవేద్యం సమర్పణ

**అమ్మవార్లకు మహా ప్రసాదాన్ని సమర్పించిన జటావత్ తండా మాజీ సర్పంచ్ సుశీల లక్ష్మణ్ నాయక్**



దేవరకొండ నీలగిరి వార్త

దసరా పర్వదినాన పురస్కరించుకొని కొర్ర ట్రక్కు తక్కువ తండాలలో శ్రీశ్రీ మహాకాలమ్మ శ్రీ శ్రీ తుల్జా భవాని అమ్మవార్లకు సోమవారం జటావత్ తండా మాజీ సర్పంచ్ సుశీల లక్ష్మణ్ నాయక్ నైవేద్యాలను సమర్పించినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని పంటలు సమృద్ధిగా పండాలని విద్య ఉద్యోగ వ్యాపార అభివృద్ధి జరగాలని అమ్మవారిని వేడుకున్నట్లు వారు తెలిపారు.

# దేవరకొండలో డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్

**ప్రైవేట్ డిగ్రీ కళాశాలల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలి**
**ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వలేకపోతున్నాం**
**కళాశాలలను నడిపే పరిస్థితి లేదు**
**అప్పులు పెరిగిపోతున్నాయి**
**50 వేల అధ్యాపకుల కుటుంబాలు ఉపాధి కోల్పోనున్నాయి**
**ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాల బాధలు ప్రభుత్వం పట్టించుకోవాలి**
**విద్యాశాఖ ముఖ్యమంత్రి పేషీలో ఉంది**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవాలి**
**కళాశాలలను బతికించండి అధ్యాపకుల ఉపాధి కల్పించండి**







దేవరకొండ నీలగిరి వార్త

ప్రైవేటు డిగ్రీ కళాశాలల పరిస్థితి రోజురోజుకు అగమ్య గోచరంగా మారుతున్నాయని ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజులను చెల్లించకపోవడంతో ఎండ్లుగా పెండింగ్లో పడుతున్నాయని దీంతో కళాశాలలు నడిపే పరిస్థితి లేకుండా పోతుందని 50 వేలకు పైగా ఉపాధి అధ్యాపకుల ఉపాధి కల్పన కోల్పోతున్నారని దేవరకొండ సత్య సాయి డిగ్రీ కళాశాల చైర్మన్ గుద్దేటి జంగయ్య తెలిపారు. ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో తెలంగాణలోని ప్రైవేటు డిగ్రీ కళాశాలలు సోమవారం టీపీడీపీఎంఏ ఆధ్వర్యంలో నిరవధిక బంద్ కు పిలిపించినవి. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి డిగ్రీ కళాశాల చైర్మన్ గుద్దేటి. జంగయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో దాదాపుగా ప్రత్యక్షంగా పరోక్షంగా 50 వేల ఎంప్లాయిస్ కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి ఉన్నది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రైవేటు కళాశాలలు, విద్యార్థులు ,యాజమాన్యాలు కీలక భూమిక పోషించాయి. తెచ్చుకున్న రాష్ట్రంలో కళాశాలలు మూతపడే పరిస్థితి రావడం చాలా దారుణమైన పరిస్థితి ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలు చెల్లించాలి అంతవరకు మా డిగ్రీ కళాశాలలు నిరవధిక బంద్ విరమించేది లేదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ,తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ హనుమాన్ నగర్ దుర్గామాత శోభాయాత్ర

**అంగరంగ వైభవంగా దుర్గామాత శోభయాత్ర**
**హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే**
**ఘనంగా సన్మానించిన కమిటీ నిర్వాహకులు**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఎయిర్టెల్ వద్ద నవరాత్రులు పూజలు అందుకున్న శ్రీ దుర్గా మాత శోభయాత్ర సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించినట్లు నిర్వాహకులు చందంపేట మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య ,దేవరకొండ 9వ వార్డు కౌన్సిలర్ హనుమంతు వెంకటేష్ గౌడ్, రాగిఫణి శ్రీనివాసచారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గామాత నవరాత్రులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభయాత్ర నిర్వహించినట్లు తెలిపారు ఉదయం 10 గంటలకు స్థానిక దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ దుర్గామాతను సందర్శించారు. ఈ సందర్భంగా వారికి కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు అమ్మవారి చీరలు కలశం లడ్డు వేలంపాట ద్వారా భక్తులకు అందించారు. అనంతరం గువ్వలగుట్ట భరతమాత కోలాట బృందం వారిచే సంస్కృతిక కోలాటాలను నిర్వహిస్తూ దేవరకొండ పట్టణ పురవీధుల గుండా ఊరేగించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్, హనుమంతు సాయి చంద్ర గౌడ్, నూక మల్లేష్ యాదవ్, కంబాలపల్లి ఎంపీటీసీ ముత్యాల చంద్రశేఖర్, ముత్యాల పరమేష్ ,గుర్రం నరసింహ, కొత్త పూర్ణచంద్రరావు, ఎం.ఏ. సిరాజ్ ఖాన్ మాజీ ఎంపీపీ పల్ల నరసింహారెడ్డి ,కొండమల్లేపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, తిమ్మాపురం పిఎస్సి చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, నాయిని మాధవరెడ్డి, కంబాలపల్లి ఆనంద్ వడితే రమేష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రామ్ సింగ్ నాయక్, గువ్వలగుట్ట మాజీ సర్పంచ్ మూడవత్ శ్రీను నాయక్ కౌన్సిలర్ జయప్రకాష్ నారాయణ, నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, నేరేడు కొమ్ము కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణ,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ,పులిపాటి సందీప్, పానుగంటి మల్లయ్య, కర్నాటి వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

**గువ్వలగుట్ట కోలాట బృందంచే శోభయాత్ర**
**ప్రత్యేక కోలాట బృందంచే నిమజ్జనం**
**కోలాట మాస్టర్ చందు నాయక్ ఆధ్వర్యంలో దుర్గామాత శోభాయాత్ర**
**నవరాత్రులు పూజలు అందుకున్న దుర్గామాత**
**గువ్వల గుట్ట మాజీ సర్పంచ్ మూడవత్ శీను నాయక్ ఆధ్వర్యంలో భారత్ కోలాటం బృందం**
**గువ్వలగుట్ట భారత్ కోలాట బృందం సద్వినియోగం చేసుకోవాలి**
**ఉత్సవాలు ఊరేగింపులు దేవాలయ ప్రారంభాలకు జాతరలకు కోలాట బృందం అందుబాటులో**
**సద్వినియోగం చేసుకోవాలని తెలిపిన మాజీ సర్పంచ్ శ్రీను నాయక్**



చందంపేట దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఎయిర్టెల్ ముత్యాల సర్వే ఇంటి వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రులుగా పూజలు అందుకొని సోమవారం ఘనంగా శోభయాత్రకు బయలుదేరింది. ఈ సందర్భంగా గువ్వలగుట్ట మాజీ సర్పంచ్ మూడవత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ శోభాయాత్రకు కోలాట బృందంతే శోభయాత్రకు శోభను తీసుకొచ్చామని తెలిపారు. తమ గ్రామంలో మాస్టర్ చందు నాయక్ ఆధ్వర్యంలో కోలాట బృందాలు వివిధ రూపాలలో కోలాటాలను ప్రజలను కీర్తనలతో నిర్వహిస్తారని తెలిపారు చందంపేట మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య పిలుపుమేరకు తమ గ్రామ బృందం వచ్చినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడడం కోసం తమ కోలాట భారతీ కోలాటం టీం పని చేస్తుందని ఆయన తెలిపారు. ఉత్సవాలు జాతరలు ప్రారంభోత్సవాలు నవరాత్రుల పూజలు గణపతి పూజలు కోలాట బృందం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గువ్వలగుట్ట మాజీ సర్పంచ్ మూడవత్ శ్రీను నాయక్ ,రామావత్ గోపాల్ నాయక్ ,మాజీ ఎంపీటీసీ రమావత్ రాజ్ నాయక్, రమావత్ రవి ,తదితరులు పాల్గొన్నారు.

# కొండభీమనపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రం

**సన్నాలకు సైతం 500 బోనస్**
**రాష్ట్ర ప్రభుత్వం సంచలనాత్మక నిర్ణయం**
**వడ్ల కొనుగోలు కేంద్రాలలో అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టాలి**
**గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలి**
**కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీలతో వెంటనే మిల్లులకు పంపించాలి**
**తార్పాట్లు మంచినీటి ఏర్పాట్లు చేయాలి**
**తడిసిన ధాన్యం ఆరబెట్టి తీసుకురావాలి**
**రైతులు వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**
**రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం**
**ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

దేవరకొండ నీలగిరి వార్త

రైతులు వానకాల పంటలో పండించిన ధాన్యాన్ని వడ్ల కొనుగోలు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.



సోమవారం దేవరకొండ మండలంలోని కొండ భీమనపల్లి లో ఏర్పాటుచేసిన వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో శ్రీరాములు తాసిల్దార్ సంతోష్ కిరణ్ డిటిసిఎస్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్ దేవరకొండఎంపీడీవో డానియల్ ,వ్యవసాయ శాఖ ఏ డిలతోపాటు అధికారులు రైతులకు కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్నాలకు సైతం రాష్ట్ర ప్రభుత్వం 500 బోనస్ గా ఇస్తుందని తెలిపారు. వానకాల సీజన్లో 2023 24 గాను ఖరీఫ్ సీజన్ పంట పండించినటువంటి వరిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆయన తెలిపారు కనీస మద్దతు ధరతో వడ్లు పిఎసిఎస్ అధికారులు కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన వడ్లను ధాన్యాన్ని వెంటనే లారీల ద్వారా మిల్లులకు పంపించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచి చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, తాసిల్దార్ సంతోష్ కిరణ్ ,డిటిసిఎస్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో డానియల్, వ్యవసాయ శాఖ ఏడి పిఎసిఎస్ సీఈవో యాదయ్య, హనుమంతు ,గ్రామ రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మునికుంట్ల విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



